# మతాబా

చింతాడ

ప్రసలే కరువురోజులు! కాదు-కాదు యుద్ధపు రోజులు! అన్ని ఎలవెన్సులు కలుపుకున్నా అంబది (50) రూకలుమించని రైల్వే వుద్యోగమైనా అందులోనే హుషారుందంటాడు మారాజాయి. తను బి. ఏ. అయివుండికూడా యుద్ధపు గిరాకివుద్యోగాల్లో వందలకొలది సంపాదించవచ్చునని తెలిసికూడా ఆ వుద్యోగాలంటే అట్టే కిట్టలేదు. అందులో బ్రహ్మచారి. మదరాసు వొంటరికాపురం. తనకువచ్చే జీతమే కాకుండా పైపైన పార్సిళ్ల మామూలంటూ యెదో కొంత గిట్టుబాటవుతుంటుంది. యీడబ్బు చాలక తండ్రిగారి M. O. లకు యెదురుచూస్తూంటాడు. తన సిగిరెట్లు-కాఫీ-సినిమాలు-కొస్త జల్సా జమీందారు ...మనవాడు 'రైల్వే వుద్యోగం చేస్తున్నాడంటే మొత్తము యమ్ అండ్ ఎస్ యమ్ రైల్వే అంతా నోటెడ్ ...అన్నీ స్టేషన్లలో ఆల్ మోస్ట్‌వాడ్ని యెరగనివారుండరు. 'ఆల్ రౌండ్ మేన్' అని వాడికి బిరుదుకూడా!...

తండ్రి గోపాలరావుగారు వుత్తరమే వ్రాయటము తడవుగా ముప్పదిరూకలకు తక్కువలేకుండా మనియార్డరుచేస్తారు తనకొడుకు యెక్కడ పట్టణంలో అవస్థపడిపోతాడేమోనని భయముతో! తల్లి లక్ష్మి అమాయకురాలు. తనకొడుకే గనుక మదరాసు మహాపట్టణములో-అందులో రైల్వేలో వుద్యోగముచేస్తూన్నాడంటే ఆమె హృదయం ఆనందముతో వుప్పొంగిపోయేది. ఇంటికివచ్చిన అమ్మలక్కలందరికి మా రాజాయిపట్టణంలో రైల్వేలో వుంటున్నాడమ్మా! అదేదో పెద్దవుద్యోగమే సుమండీ! రైలుమాష్టరు! అని చెప్పుకుని మురిసిపోయేది...ఆమె మనస్సులో తన కొడుక్కుతప్పితే అంత వుద్యోగం యెవ్వరు చేయలేనట్లు! అవును పాపము ఆ అమాయకురాలికేమి తెలుసు! యీ రైల్వేలో మందలు మందలుగా (వాళ్ల పుణ్యమంటూ యీ బేస్‌లు మూలముగా) యిట్టే స్ట్రైకులుఫయినలు పాసుకావడముతోటే రూ 21- (జూనియర్ క్లర్క్ రూ 21/-ఆఫీస్ క్లర్క్ రూ 25-) రూపాయలమీద రిక్రూటవుతున్నారని యెదో రెండిసెంట్రలు గవర్నమెంటు ధర్మమంటూ యిప్పుడో పదిరూకలు హెచ్చించారు!...

ఇక యిక్కడ చూడబోతే రాజాయి వుద్యోగము పార్సిల్సు ఆఫీసులో వొక జె. సి. (జూనియర్ క్లర్క్) అన్నిచోట్ల—కూలీలలోగూడా 8 గంటలు మాత్రమే పనిచేయాలని వొక నిర్ణయంవుంది......కాని యిక్కడో 10 గంటలు. ఇంకా కొన్నిచోట్ల 12-14 గంటల వరకు పనిచేయాలిసివుంటుంది... మనరాజాయికి యిటు యీ అరవము రాదు. అది లేందే ఆఫీసులో పనిజరగదు. వాడు నేర్చుకున్నవి, ఆఫీసు జీవితంలో వాడు వాడేపదాలు కొన్ని మచ్చుకు వ్రాస్తున్నా!...'అడేయ్! ఆ పార్సిలుతూగి మేల పోడు—కీలపోడు—వేగనులో తూగిపోడు...అంద పార్సిలు వరలేసామి... అదియా...వందర్చి-వందర్చి!...దుడ్డుయిల్లియా! టీ కొండువా!' ఇత్యాదులు...

రాజాయి మేనమామ సుందరయ్య మంచి ఆస్తిపరుడు. ఆతడికి 'లలిత' వొక్కతె కూతురు. రాజాయికి యివ్వటానికి సుందరయ్య, గోపాలరావుగార్లు

 USE ALWAYS "DEER" BRAND SOAPS.

నిశ్చయించుకున్నారు. సుందరయ్యగారు వచ్చేవేసవిలో వివాహము చేయటానికి నిశ్చయించుకున్నారు... అప్పుడప్పుడు రాజాయికి M. O. ద్వారా సంతోషాన్ని కలగజేస్తూండటము కద్దు!...'దీపావళి' పండుగ దగ్గరకొస్తుంది. సెలవుపెట్టిరావాల్సింది.' అంటూ తండ్రి సుందరయ్యలు వ్రాసారు. ఆఖరకు లలితగూడా బావకు జాబు వ్రాసింది పండగకి రమ్మనమని...

'ఏమిరా బ్రదర్! పండగకి వెళ్ళటములో నీ అడ్రస్ యేమిటిరా అన్నాడు...

'మా ఆవిడ నా దగ్గరే వుందికదూ! అయినా పాతల్లుడ్ని...నువ్వే! అవ్వబోయే అల్లుడివి...అత్తగారింటికి వెళితే అటు కౌసినిముద్దులు. ఇటు జేబు నిండటము జరుగుతుందని' సలహాయిచ్చాను...వాడు నవ్వుతూ మనము వెళితే మనమతాబా వెలగదోయ్... యిటు పుట్టింటికివెళ్ళాలి. అటు అక్కడికివెళ్లాలి... మనకు దొరికేదే సెలవు 3 రోజులు...చూడు వొకప్లాట్ యెత్తుతాను' అని నవ్వుతూ వెళ్లిపోయాడు...

'సెలవు దొరకలేదు. పండగకి రావటంలేదు. ఛు...అంటూ మూడుజాబులు వ్రాసాడు...

'దీపావళి' మూడురోజులుంది...M. O. లు వచ్చాయి రెండువైపులనుంచి 150 రూపాయిలు... అవి తీసుకొని 'చూడరా బ్రదర్-మనంవెళితే యింత గిట్టింపుకాదు...యిక మనమతాబా యెట్లా వెలిగిద్దాము' అని అన్నాడు...సరే...ఆరాత్రికి సినిమాకి పోయివచ్చి రూములో హాస్కువేస్తూ 12 గంటల దాకా కాలముగడిపాము. మరునాడు ఆదివారము. ఇద్దరికి ఆఫ్...అందుకనే యింత హాస్కు... 'మార్నింగ్ వస్తారా!' అంటూ వెళ్ళిపోయాడు. నేను బెడ్ మీద జేరగిలబడ్డాను...

'రావ్! అరేయి! తలుపు! తలుపు!' అన్న కేకలు—తలుపుచప్పిడి నన్ను మేల్కొల్పాయి... మెల్లగా కళ్లువిప్పిచూస్తినిగదాగడియారం 5 గంటలు కొడుతూంది...ఆ నిద్దరమత్తుతో తలుపుగడితీసాను. రాజాయి...వాడిముఖంలో విషాదం తాండవిస్తోంది




LUCO

శుక్లనష్టానికి వజ్రాయుధం

'లుకో'

ప్రాణబీజయుతమై సంసారసుఖానికి మూలకారణమైన వీర్యము కలలోను, మూత్రంతోను నష్టమవడంవల్లకలిగే అనర్థకాలు చాలా వున్నయి. 'లుకో' శుక్లనష్టమును రూపుమాపుటలో చాల ప్రసిద్ధిచెందినది. లక్షలకొలది విద్యార్థులను, తదితరులను యీ ఘోరమైన వ్యాధినుండి కాపాడినది. 'లుకో' వీర్యమును పుష్కలముగా అభివృద్ధిచేసి గట్టిపరచును. పురుషత్వము నధికముచేసి జీవితమును సంతోషమయముగ చేయును. చిన్నపాకెట్ రూ. 3/- పెద్దది రూ. 5/- వి. పి. చార్జి 0-12-0

దిమెడికల్ ప్రాడక్ట్సు కంపెనీ,
పోస్టుబాక్సు 57 మద్రాసు.
సేల్సుడిపో :-79 వరదాముత్తియప్పన్ వీధి.

...నా కళ్ళను నేను నమ్మలేక కళ్ళు నులుముకొని మళ్ళీ చూచాను...యింతలో యెంతమార్పు!

'రాజాయ్! ఏమిటిరా! అట్లావున్నావు! ఏమయినా టెలిగ్రాం వచ్చిందా! యింటిదగ్గర అంతా ఖులాసా! లలిత! అంటూ అడుగుతున్నాను అర్థముకాని మాటలను!...

వాడు 'అర్థికాదురా! అంటూ జేబులోంచి జాగ్రత్తగాకట్టిన జేబుగుడ్డను విప్పిచూపించాడు...' ఏముంది?—కాగితపుముక్కలపొడి. రంగురంగులు. చూడ్డానికి చాలా ముచ్చటగావుంది. కత్తిరింపు! ఆ నగిషిముక్కలు నన్ను ఆకర్షించాయి...'రంగు రంగులుపడతాయి మతాబాలో' అన్నమాట! అని నవ్వుతూ సిగిరెట్టు వెలిగించాను...రాజాయి మొదలెట్టాడు...రాత్రి రూముకు వెళ్ళేటప్పటికి మెయిన్ ఆఫ్ అయినందువల్ల ఆగదిలో బెడ్ తడుముకొని—ఆ పైకాన్ని (అన్నినోట్లు) అలమారులో పడేసి అరుగుమీద పడుకొన్నాడట...4 గంటలకులేచి టాయిలెట్ అయి నాదగ్గరికివద్దామని డబ్బుకోసం అలమారు దగ్గరికి వెళ్ళాడట...యీ మతాబాపొడి అక్కడ వుందట. అందుకని తీసుకొచ్చాడట...!' పార్సిల్లులో చూసిచూడగానే—వొకేవొక ఆఘ్రాణింపుతో అందలి సరుకులు యేమిటో చెప్పటము యీ బుర్రకు చేతనయిందిగాని ఆ అలమారులోని మహాత్త్యము తెలుసుకోలేకపోయింది...అప్పుడే వొక మూషికరాజు నామీదనుంచి దూకి పారిపోయాడు... అప్పుడర్థమయింది ఆ చిదంబరరహస్యము! రాజాయి! నీ రూములో యెలుకలున్నాయా? అన్నాను. 'అవును గా! అవ్వే యీపొడిని తయారుచేసాయి!' అని మతాబా ముఖంపెట్టాడు...ఆ మతాబాను చూడలేక యింకో సిగిరెట్టు వెలిగించాను. మరి అంతే ఆ దీపావళికి...!


# వేప్రిన్




## చిన్న డాక్టరు—స్వదేశీ వస్తువు

దీనిని రుద్దినయెడల గజ్జి, గాయములు, పుండ్లు, వారిపుండ్లు, కరపాణి, చెప్పు కొట్లు, మొటిమలు (PIMPLES), బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును. ఇంతేకాక ఇంద్రజాలమువలె తేలువిషమును పోగొట్టును. ½ ఔన్సు రు. 0-14-0.

¼ లోన్సు రు. 0-8-0

అన్ని అంగళ్లలోను దొరకును.

ఆంధ్రదేశమంతటా ఏజంట్లు కావలెను

**ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,**

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.